క్లుప్తంగా

మంత్రికి ఆహ్వానం



దేవరుప్పుల: ఫిబ్రవరి 4న కామారెడ్డిగూడెం బస్‌స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన రాజ్యాంగకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆహ్వానం పలికారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి క్వాటర్స్‌లో కామారెడ్డిగూడెం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. గ్రామ సర్పంచ్ బిళ్ల అంజమ్మయాదవ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరియాదవ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్, సీనియర్ నాయకులు దుద్దుల పరుశురాములు, సత్తయ్య ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంజీఎన్ఆర్, ఈజీఎస్ నిధులతో పాటు చిల్పూరుగుట్ట ఆలయానికి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలంటూ ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎమ్మెల్యే రాజయ్య, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు.. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు.

పుష్కరిణి పూర్తికి దాతలు ముందుకు రావాలి

చిల్పూరు: నష్కల్‌లో కాకతీయుల కాలంలో నిర్మించిన రామాలయ పుష్కరిణి పునర్నిర్మాణం పనులు సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, పుష్కరిణి పూర్తికి దాతలు ముందుకు రావాలని అధ్యక్షుడు పోలోజు జంపయ్యాచారి కోరారు. ఆదివారం పుష్కరిణి సమీపంలో చేపట్టిన డ్రిల్లింగ్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. వచ్చే శ్రీరామనవమిలోగా పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకరావడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అందుకు విరాళాలు ఇవ్వాలనుకునే దాతలు 9908630435 నంబర్‌కు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా అందించవచ్చని తెలిపారు. మాజీ సర్పంచ్ ఘణపురం నర్సయ్యశర్మ, ఓదెల రమాదేవి, మేకల రమేష్, యావగోని ఎల్లయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల వద్ద బైక్, టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టడంతో రఘునాథపల్లి మండలం కోమటిగూడెంకు చెందిన రాకేశ్‌కు కాలు విరుగగా చీటూరుకు చెందిన దంపతులు వాతాల లక్ష్మీనారాయణ, సుగుణలకు స్వల్పంగా గాయాలయ్యాయి. లింగాలఘణపురం మండల కేంద్రంలో బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చి తిరిగి బైక్‌పై వెళ్తున్న రాకేశ్ మరో స్నేహితుడు జనగామ వైపు ఎక్సెల్‌పై వెళ్తున్న దంపతులను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలంలో ఉన్న జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, కొముురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సంపత్‌లు గాయాలైన వారిని 108లో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పలువురిపై కేసు నమోదు

జనగామ రూరల్: జనగామ మండలంలోని వెంకిర్యాలకు చెందిన ఇరుగు అరవింద్ మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో పలువురిని అరెస్టు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు. అరవింద్ వల్ల కావేరి అనే యువతి మృతి చెందిందని ఆమె కుటుంబీకులు అతడి ఇంటి ఎదుట మృతదేహంతో ధర్నాచేసి రూ.20 లక్షలు ఇవ్వాలని ఇటీవల డిమాండ్ చేశారు. దీంతో మనస్థాపం చెందిన అరవింద్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇరుగు యాకయ్య ఫిర్యాదు మేరకు వెంకిర్యాల, వడ్లకొండకు చెందిన 13 మందిపై కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం 10 మందిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



జఫర్‌గఢ్: వ్యవసాయ క్షేత్రం వద్ద విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని తమ్మడపల్లి (జి)లో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ నివాసి అయిన గుజ్జరి స్వరూపకు చెందిన పాడిగేదె తన పంట పొలం వద్ద మేతమేసిన అనంతరం శనివారం సాయంత్రం అక్కడే వ్యవసాయ క్షేత్రంలో కట్టివేశారు. ఉదయాన్నే పాడిగేదె పాలు తీసుకొచ్చేందుకు వెళ్లేసరికి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. సుమారు రూ.లక్ష విలువ చేసే పాడిగేదె విద్యుదాఘాతంతో మృతి చెందడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టపోయినట్లు. ప్రభుత్వ పరంగా పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

అక్రమ అరెస్టులు అమానుషం



జనగామ రూరల్: పోలీస్‌స్టేషన్‌లో ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డీఎస్ఈ (డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) కార్యాలయ ముట్టడి కోసం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను ముందస్తు అరెస్టు చేయడం అమానుషమని టీఎస్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులను స్థానిక పోలీసులు ఆదివారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

జనగామ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారికి మద్దతు తెలిపిన వారిని అరెస్ట్ చేయడం సరికాదని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

317 జీఓ ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులు ప్రగతి భవన్ ముట్టడిలో భాగంగా వివిధ ఉపాధ్యాయ సంఘాలతో కలిసి గోడును వెల్లబుచ్చేందుకు వచ్చిన నాయకులపై విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. కాగా, ముందస్తుగా ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లక్ష్మయ్య, రాంరెడ్డి, పంచాక్షరీ, నరహరి అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

క్రీడలు నిర్వహించడం అభినందనీయం



చిన్నమడూరు టీంకు బహుమతితో పాటు ట్రోఫీని అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

లింగాలఘణపురం: వనపర్తి యూత్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా యువతకు క్రీడలు నిర్వహించడం అభినందనీయమని జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వనపర్తిలో సంక్రాంతి పండుగ సందర్భంగా వనపర్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన దేవరుప్పుల మండలం చిన్నమడూరు టీంకు రూ.30వేల బహుమతితో పాటు ట్రోఫీని జెడ్పీటీసీ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ద్వితీయ బహుమతి వనపర్తి టీం గెలుచుకుంది. సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ రాజిరెడ్డి, కొముురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సంపత్, నాగేందర్, భాగ్యలక్ష్మి, రాజశేఖర్‌రెడ్డి, వంచ సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్నారు.

బాలయేసులో ఎన్‌సీసీ ప్రదర్శన



దేవరుప్పుల : మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఎన్‌సీసీ విభాగం ప్రారంభమైనట్లు కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడా, సాంస్కృతిక, సృజనాత్మక విభాగాల్లో ప్రతిభ కనభర్చేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 26న జాతీయ జెండా పండుగకు జాతీయ యువజన విభాగం విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



దేవరుప్పుల: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన చింత రామయ్య మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సీనియర్ నాయకులు యాదగిరి, చల్మారెడ్డి, రమేష్, వెంకన్న, ఇస్తారీ, ఎల్లయ్య, నర్సయ్య, రవి, ఉప్పలయ్య, యకస్వామి, సోమన్న, ప్రశాంత్, కిరణ్ ఉన్నారు.

ఇంటిగోడ నిర్మాణానికి..

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా తొలగించిన కోటేశ్వర్‌కు చెందిన ఇంటి గోడ నిర్మాణానికి కావాల్సిన ఇటుకకు రూ. 6,500 ఆర్థికసాయాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబీ శ్రీనివాస్ ఆదివారం అందజేశారు. దీంతో గోడ నిర్మాణ పనులు చేపట్టారు. కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి గోడ నిర్మాణానికి బేబి శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేయడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్ శ్రీధర్, కుల్లా రాజు, సాకి లింగస్వామి, బొజ్జు సోమన్న, కాట చందర్, ఉపేందర్‌తోపాటు పాల్గొన్నారు.

చిల్పూరు ఆలయంలో హోమం



చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకుని హోమం కార్యక్రమం చేపట్టిన అనంతరం మాస కల్యాణం నిర్వహించారు. ఉదయం అర్చకులు రవీందర్‌శర్మ, రగాచర్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల నడుమ హోమం చేపట్టగా ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, భక్తులు పాల్గొన్నారు. హనుమకొండకు చెందిన దాతలు రాంచంద్రారెడ్డి–చంద్రకళ, లోహిత్‌రెడ్డి–శాంతనారెడ్డి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ధర్మకర్తలు కుంచాల సంపత్‌రాజు, కుమార్, గట్టయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రఘునాథపల్లి: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి బాల్య స్నేహితులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకొని ఘనంగా సమ్మేళనం నిర్వహించుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత బాల్య స్నేహితులు చిన్ననాటి పాఠశాలకు చేరుకొని ఒకరికొకరు కరచాలనాలు, అలింగనాలతో పట్టరాని ఆనందంతో గడిపారు. తమను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఎదుగుదలకు కారకులైన గురువులు దివాకర్, రాందాస్, శారద, కొమురయ్య, పరమాత్మ, ఉపేందర్, హెమావతి, నర్సయ్యలను శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, పూర్వ విద్యార్థులు సురిగెల భిక్షపతి, కావటి శ్రీధర్, సతోష్, రాజు, ప్రశాంత్, మస్కి కుమార్, భాస్కర్, భవాని, స్వాతి, చంద్రకళ, మాధవి, విమల, నర్సింగరావు పాల్గొన్నారు.

సరస్వతీ శిశుమందిర్‌లో..

జనగామ రూరల్: జనగామలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ 1997–98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. సమ్మేలనంలో పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



గోపాల్‌రెడ్డి, చైర్మన్

జనగామ రూరల్: మండలంలోని గోపిరాజుపల్లి విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యుల సూచన మేరకు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా లింగాల గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లుగా పిడుగు యాదగిరి, లింగాల మోహన్‌రెడ్డి, కడకంచి కనకయ్య, దాసరి కృష్ణమూర్తి, రెడ్డమైన శ్రీనివాస్, జిడిమెట్ల కర్ణాకర్, కమిటీ సభ్యులుగా నక్క సత్తయ్య, పిగుడు ఆశార్వాదం, నర్సింహారెడ్డి, బుస్సా శ్రీనివాస్, లింగం తదితరులు ఎన్నికయ్యారు.

కులవృత్తికి దూరంగా కమ్మరులు

● ఎనిమిది గ్రామాలకు 'ఒకే ఒక్కడు'



కత్తిని సానబెడుతున్న కమ్మరి కొండయ్య

లింగాలఘణపురం: తాటికల్లు, ఈతకల్లు గీయాలంటే కమ్మరులు కత్తి సానబెట్టాల్సిందే. కత్తిసాన బట్టేందుకు మరో ప్రత్యామ్నాయ మార్గం లేదు. కమ్మరి కొలిమిలో కత్తి ఊదరగొట్టి సానంపై సుత్తెతో కోట్టాల్సిందే. బ్లేడ్‌కంటే ఎంతో పదునైనదిగా ఉండే కత్తి పట్టేందుకు ఎంతో నైపుణ్యం అవసరం ఉంటుంది. అలాంటి కత్తి కోసం పోదాళ్ల సీజన్ వచ్చిందంటే గౌడ కులస్తులు కమ్మరుల వద్దకు పరుగులు తీయాల్సిందే. గ్రామాల్లో కులవృత్తులు అంతరించిపోతున్న నేపథ్యంలో కమ్మరులు కరువయ్యారు. మండల కేంద్రంలోని ముమ్మాడి కొండయ్య ఒకే ఒక్కడు కమ్మరి వృత్తిని కొనసాగిస్తూ కత్తులు సానబెడుతున్నాడు. లింగాలఘణపురం, బండ్లగూడెం, సిరిపురం, క్లలం, మాణిక్యాపురం, నాగారం, నెల్లుట్ల, పటేల్‌గూడెం, కొత్తపల్లి గ్రామాల నుంచి గౌడ కులస్తులు వచ్చి కత్తులను పట్టించుకొని పోతారు. ఒక్కొక్క కత్తికి రూ.50 తీసుకుంటున్నాడు. కులవృత్తులు అంతరించిపోతుండగా ఉన్నన్ని నాళ్లు వృత్తిని కొనసాగిస్తానంటున్నాడు కమ్మరి కొండయ్య.

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ముదిరాజ్‌లు రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించాలని, న్యాయమైన హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంటల యాదగిరి అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. ముదిరాజ్ యువత అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలువాలన్నారు. ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు బూర్ల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, చెన్నూరి వెంకటేశ్వర్లు, చిక్కుడు రమేష్, కుంభం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలనను గుర్తు చేయడానికే పాదయాత్ర



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి: వైఎస్సార్ పాలనను ప్రజలకు తిరిగి గుర్తు చేయడానికే రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధినేత్రి షర్మిల పాదయాత్ర చేస్తున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరులో వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పావులావడ్డీ రుణాలు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలు వైఎస్సార్ హయాంలో సమర్థవంతంగా అమలు చేశారన్నారు. త్వరలో షర్మిల పాదయాత్ర చేపట్టనున్నారని ఆయన తెలిపారు. పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, కొడకండ్ల మండల అధ్యక్షుడు గుగులోత్ వెంకన్న, యాకయ్య, సోమయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

28నుంచి కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న సంఘం అధ్యక్షుడు

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 28 నుంచి 31వ తేదీవరకు మండలంలోని మీదికొండలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పొన్నం లక్ష్మణమూర్తిగౌడ్, ఉపసర్పంచ్ పొన్నం రంజిత్‌గౌడ్ తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి దేవాలయం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను వారు ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఐదేళ్లకు ఒక్కసారి నిర్వహించే ఉత్సవాలను ఈనెల 28 నుంచి 31 వరకు అంగరంగ వైభవం నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌడకులస్థులు అందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి చిన్నగట్టయ్య, మాచర్ల శ్రీను, పొన్నం రాజు, రమేష్; అందె అనీల్, మహేందర్, రాములు, వెంకట్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతూన్న రామమూర్తి

పాలకుర్తి టౌన్: కుమ్మర కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని కుమ్మరి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామమూర్తి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సమావేశంలో అయన మాట్లాడుతూ కుమ్మరులంతా సంఘటితంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలను సాధించుకోవాలన్నారు. ఆ సంఘం నాయకులు నార్లపురం శ్రీనివాస్, ఏనుగుతల సమ్మన్న, పోతుగంటి నర్సయ్య, మడికొండ నర్సింహులు, నరహరి, బుచ్చయ్య, నర్సింహులు, రాజు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం



రఘునాథపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కనులపండువగా కల్యాణం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామదాసు భజన మండలి భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు అన్నదం చేశారు. ఎల్‌బీబీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల పెద్ద ఉపేందర్, శ్రీ రామదాసు భజన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్‌తోపాటు పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు తగ్గించాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు పేరిట తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటును ఇస్తున్నామని చెబుతూ మీటరు రీడింగ్ పేరుతో అధిక బిల్లులను వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ బావి, ఇంటి కరెంటు మీటరుకు కనెక్షన్ కలిపి అన్నదాతలను నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పర్చకపోతే ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. నాయకులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న జగదీశ్‌చందర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, సింగపురం నాగయ్య, మేకల మల్లేశం, చింత జ్యోత్స్న, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, మార్క శ్రీనివాస్, నక్క పాపయ్య పాల్గొన్నారు.

జెండా కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలి

చిల్పూరు: ఈనెల 26వ తేదీన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామాల్లో జాతీయ జెండా కార్యక్రమాలను చేపట్టాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు గడ్డ మీది సురేష్ అధ్యక్షతన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడారు. మర్రి దుర్గాప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ ఊమ్లా నాయక్, తాటి సునీల్, పాశం సురేష్, మహేందర్, జక్కుల రాజయ్య, కండ్లకోలు బాలరాజు, దేవి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

రఘునాథపల్లి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఖిలాషాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌కు కంచుకోటని, పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అవిశ్రాంతిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కాంగ్రెస్ గ్రామశాఖ ఎన్నికల్లో గ్రామ అధ్యక్షుడిగా రంగు మురళి, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శివరాత్రి సత్తయ్య, నక్క సత్తయ్య, సహాయ కార్యదర్శులుగా మీసాల రవి, మస్కి రవికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ డి. అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్‌యాదవ్, కర్నె అశోక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిగుబ్బటితండాలో..

మండలంలోని పొట్టిగుబ్బటితండాలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం సమావేశమై నూతన గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య గణేష్, ఉపాధ్యక్షుడు అంగోత్ మోతీలాల్, కార్యదర్శిగా గుగులోత్ వెంకట్రాం, సహాయ కార్యదర్శిగా గుగులోత్ తిరుపతి, సభ్యులుగా బానోత్ శ్రీను, భాస్కర్, నరేందర్, రమేష్,హుస్సేన్, లక్పతి, సురేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంక్షిప్త సమాచారం

బియ్యం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఇటీవల మృతి చెందిన కంత్రి శ్యామల కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ ఖలీల్ బేగం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అజామ్, ఎల్లయ్య, మల్లేషమ్ ఉన్నారు.

మృతి చెందిన ఫొటోగ్రాఫర్లకు నివాళి

పాలకుర్తి టౌన్: ఈనెల 21న భద్రాద్రి జిల్లా కోటిలిగాల మార్గంలో ఉమ్మడి వరంగల జిల్లా యువ ఫొటో గ్రాఫర్లు రాము, కళ్యాణ్, శివ, అరవింద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఫొటో గ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. జీడి సంజయ్, ప్రదీప్, శ్రీనివాస్, రాజు, వెంకటేశ్వర్లు, బాబు, అశోక్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు

స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీకి చెందిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ నిధులు ఇవ్వడం లేదని, గ్రామాల్లోకి బీజేపీ కార్యకర్తలు వస్తే కొట్టండి అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేయడం అమానుషమన్నారు. బీజేపీ కార్యకర్తలు తలచుకుంటే జనగామ జిల్లాలో ఎమ్మెల్యేను తిరగనివ్వమని, తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ నాయకులను అనవరంగా తిట్టిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎంపీటీసీలు నల్లగోని పుష్ప, అల్వాల రాధ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు తుది మెరుగులు దిద్ది మొత్తం పనులను తానే చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు పూర్వవిద్యార్థుల సాయం



దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురం అనాథ శరణాలయంలోని వృద్ధులకు 15 రోజులకు సరిపోయే నిత్యావసర సరుకులు, బ్రెడ్లు దేవరుప్పుల హైస్కూల్ 1978–79 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం అందజేశారు. పూర్వ విద్యార్థులు బుక్కా లక్ష్మయ్య, నల్ల యాదగిరి, బి లక్ష్మీనారాయణ,సాయిలు, రామిరెడ్డి, పలుసం లక్ష్మయ్య, వెంకి ఎలయ్య పాల్గొన్నారు.

అనాథల మధ్య జన్మదిన వేడుకలు..

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ లక్ష్మీప్రసన్న కొడుకు అరవింద్ జన్మదినం పురస్కరించుకొని సీతారాంపురం అనాథ శరణాలాయంలో వృద్ధుల మధ్య కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు.

గద్దె నిర్మాణ పనులు ప్రారంభం

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లిలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో గద్దె నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉదయం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. త్వరలో విగ్రహ ఏర్పాటు చేస్తామని తెలిపారు.